# వెన్నెల్లో ఆడది

ఈదర గాలి. సన్నగా తుంపర. చుట్టూరా కటిక చీకటి.

అప్పుడప్పుడూ వెనక్కి తిరిగిచూస్తున్న బండివాడు. మాధవికి అసహనంగా వుంది. తన వంటిమీద వంపుసొంపుల్తో పరుచుకున్న ఆడతనం మీదే అసహ్యమేస్తోంది.



ట్రెయిన్‌లో ఎదురుగా కూర్చున్న తాతగారు, కొంచెం దూరంలో స్టూడెంట్ కుర్రాడు, ఇంకా అవతల ఇద్దరు బిడ్డల తండ్రి భార్య పక్కన వుండగానే, ఎలా...ఎంతలా...తినేసేలా...గాజు సీసాలో వున్న కేకుముక్కని చూసినట్టు. ఆ చూపుల్లో చక్కటి అందాన్ని చూస్తున్న వివశత్వం కాదు. కోరిక. ఆకలి, తోడేలు చూపులు. ఇప్పుడు ఈ వెధవ కుర్ర్రాడా...తన ఆడతనమంటే ఎంత మలకనో. రాత్రిపూట...ఒంటరిగా ఆడది కనబడితే కలిగే ఉద్దేశం ఒకటే. ఏమన్నా ఛాన్స్ దొరుకుతుందేమో! అంతేకాని, ఆడదానికీ ఓ హృదయం వుంటుందని, అదీ కొన్ని విపత్కర పరిస్థితుల్లో గడప దాటాల్సి వస్తుందని ఎందుకనుకోరు?

ఈ సమయానికి వెచ్చగా బ్లాంకెట్ కప్పుకుని ఏ నవలో చదువుతూ పడుకోవాల్సిన తను ఎందుకిలాంటి పరిస్థితిలో వుంది? అక్క దగ్గర్నుంచి టెలిగ్రాం వచ్చింది- కడుపులో నెప్పి సివియర్‌గా రావడంతో హాస్పిటల్లో చేర్చామని. అక్కకు ఆరవ నెల గర్భం. సమయానికి నాన్నగారు కాంప్ కెళ్లారు. అమ్మ అంతకుముందు రోజే బాత్‌రూంలో కాలు జారిపడి కదల్లేకుండా వుంది. అక్కడికీ పెందరాళే బయల్దేరింది. ఏదో స్టేషన్‌లో ట్రెయిన్ ఎందుకో ఆపేసారు. తన తల రాత. ఈ ఊరు కూడా తనకి కొత్త. అక్క మాటల్లో ఒకసారి దారి చెప్పింది. వెతుక్కోగలనన్న ధైర్యంతోనే బయలుదేరింది.

బ్రిడ్జి ఎక్కిన తర్వాత ఎడమ వైపుకి తిరగాలంది అక్క. అదేమిటి కుడివైపు వెళ్తోంది. భయాన్ని, కంగారుని మనసు లోపలికి నిగ్రహంగా తొక్కేసి అరుస్తున్నట్టుగా అంది మాధవి "దారి తప్పిస్తు


జె. స్వర్ణలత

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు.300 గెలుచుకున్న రచన

న్నావేం?''

అదేం నవ్వు? రాబందు రెక్కలు టపటప లాడించి ఒక్కసారి లేచినట్టు .. వెధవ తను మామూలు ఆడపిల్లనుకుంటున్నాడేమో! వాడ్ని చంపనైనా చంపుతుంది కాని, వంటిమీద చెయ్యి వేస్తే ఊరుకుంటుందా? ఏదో ఉపద్రవం ముంచు కొచ్చేలా వుందని మాధవికి తెలిసిపోయింది. ఇలా అవసరం పడి రెండు, మూడుసార్లు ప్రయాణం చేసింది తను. కాని ఈ రోజు తనది కాదు. ఎలర్ట్.. బీ ఎలర్ట్. బండి పల్లంలోకి జారి ఆగి పోయింది. చుట్టూరా చిమ్మచీకట్లు. బండివాడు చీకట్లో...బొగ్గుల బస్తాలా కదుల్తూ తన వైపు జరుగుతూ...రెండు గజాలు...గజం....మాధవి పర్సు చేతిలోకి తీసుకుని, కుడికాలు గాల్లోకి లేపి, వాడి పొత్తికడుపు కిందుగా...ఒక్క తన్ను తన్నింది. తగలాల్సినచోట తగలకపోయినా ఫర్వా లేదు. తనని వెంబడించడానికి కొంత టైమ్ తీసుకోక తప్పదు. ఒక్క గెంతులో కిందకి దూకి చీకట్లోకి దూసుకుపోయింది మాధవి.

అడివిలా చుట్టూరా చెట్లు. మధ్యలో లీలగా 'ఏవో ప్రాణులు కనబడుతున్నాయి. ' అక్క చెప్పిన




భీమేశ్వరాలయం ఇదేనేమో ' అనుకుంటూ లోపలికి అడుగుపెట్టింది మాధవి. అయితే అక్కడ మరొక భయంకరమైన ప్రమాదం పొంచుకుని కూర్చుందని ఆమెకి తెలియదు.

మధ్యలో గర్భగుడి. చుట్టూరా చిన్నచిన్న గుడులు. ఏదో ఒక చిన్న గుడిలో తలదాచుకోవాలని నిశ్చయించుకుని ముందుకి కదిలింది మాధవి. ''ఐదు తన లక్కీ నెంబర్'' అని లెక్కపెట్టు కుంటూ ఐదో గుడిలోకి అడుగుపెట్టింది మాధవి.

అదే ఆమె చేసిన పొరపాటు. లోపలికి వెళ్ళి కాస్త నిశ్చింతగా ఊపిరి పీల్చుకుని, అలుపు తీర్చుకుంటు న్నట్టుగా నిలబడ్డ మాధవికి సన్నగా మాటలు విని పడగానే అంత చల్లటి వాతావరణంలో కూడా చెమటలు కమ్ముతుంటే తెలివి తెచ్చుకుని చటు క్కున విగ్రహం చాటున నక్కింది.

కొన్ని ఆకారాలు లోపల కొచ్చాయి. మాధవి వణికిపోతూంది. 'వీళ్ళు తనని కనిపెట్టి వస్తే మాత్రం తన మానప్రాణాలు పోయినట్లే. భగవం తుడా నన్ను రక్షించు! '

ఒకడు విగ్రహం ముందున్న ప్రమిదె వత్తి లాగి వెలిగించాడు. పల్చటి వెలుగు పరుచుకుంది. నూనె రాసుకున్న ఉక్కు శరీరాలు మిలమిలా మెరిసి పోతు న్నాయి. మాధవి గుండె జారిపోయింది. ఆమెకి అర్థమైపోయింది-వాళ్ళు దొంగలని. నలుగురూ కింద కూర్చున్నారు. రెండు బాగ్‌లు తీసి కింద కుమ్మరించారు. విగ్రహం చేతి సందులోంచి


**Tourist Services in North India**

మా స్వంత డీలక్స్/సూపర్ డీలక్స్ (Video) బస్సులు ఉత్తర భారతదేశ మందలి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రాంతము మరియు పుణ్య క్షేత్రములకు ఢిల్లీ నగరం, తాజ్‌మహల్, మధుర, బృందావన్, ముస్సోరి, బదరీనాథ్, కేదార్‌నాథ్, హరిద్వార్, జైపూర్, సిమ్లా, కాశ్మీర్, శ్రీనగర్, గుల్మార్గ్, పహల్‌గావ్, అమృత్‌సర్, భాక్రాడామ్ మరియు చండీఘర్ - నిర్ణీత రోజులలో ఢిల్లీ నుంచి బయలుదేరును.

**Available 27,35,50 Seater Super Delux Video Coaches on Contract for Groups. Our receipts are approved for LFC/LTC.**

అధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడుపబడుతున్న భోజన ఫలహారశాల మరియు విశ్రాంతి గృహమైన హోటల్ సదరన్ (మా అనుబంధ సంస్థ)లో మీరు ఢిల్లీలో వున్నప్పుడు బస చేయవచ్చును.

**(65 Rooms with Attached Bath and Toilets, Halls for Groups. Colour T.V. and Lift With Moderate Tariff)**

వివరములకు:

**SOUTHERN TRAVELS (Regd)**
**Winners of Transworld Gold Medal**

(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ)

**Arya Samaj Road, Karolbagh,**
**NEW DELHI - 110 005.**
**Phones: 572 2210 (6 Lines)**
**Madras Office Ph:31553**

SUVARNA



శోభనపు రాత్రే భార్యను మరో మగవాడికి అప్పగించిన అందమైన రాక్షసుడి అంతరంగిక రహస్యం!



చల్లా సుబ్రహ్మణ్యం

# వసంతరాత్రి

(స్వాతి వీక్లీ సీరియల్) వెల: రూ 25/-

మీదగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి లేదా నేరుగా మా పుస్తకం ధర M.O. చేయండి!

Ph:74005

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్, విజయవాడ-520002

చూస్తున్న మాధవి కళ్ళు చెదిరిపోయాయి. నగలు. అంత తక్కువ వెలుతుర్లో కూడా పాము పిల్లల్లా మిలమిల లాడిపోతున్నాయి.

"బంగా(రాజు బాగా దాచిపెట్టాడ్రోయ్. పిల్ల పెళ్ళని లాకర్ నుంచి తెచ్చాడు" అన్నాడొకడు.

"తెల్లారేసరికి మన చుట్టూ పోలీసులు వల వేస్తారు" ఒకడన్నాడు.

మాధవికి జరుగుతున్నదంతా కలగా, అయో మయంగా వుంది. 'తను ఇక్కడ ఇలా...'ఊపిరి కూడా జా(గత్తగా పీలుస్తోంది మాధవి. కళ్ళ వెంబడి తెలియకుండానే నీళ్లు కారిపోతున్నాయి. ఆమె అనుభవిస్తున్న టెన్షన్, బాధ వర్ణనాతీతం. "ఈ జవహరి ఇలా తీసికెళ్ళామంటే ఆ కు(ర ఇన స్పెక్టర్ పోలీసు కుక్కలా పట్టేసుకుంటాడు."

"అయితే ఏటి సేద్దాం?"

"ఏముంది? ఈడనే పాతిపెట్టి పోదాం. అంతా సద్దుమణిగిన తర్వాత ఓ మంచి రోజున వచ్చి పంచుకుందాం. మళ్లా రేపు ఉదయం 'పేసన్'లో సంతకాలెట్టాలి కదా. కానీయండి బేగి" ఒకడు తొందరపడ్డాడు.

గునపాలతో వి(గహం ముందు రాళ్ళు పెకిలించి నగలన్నీ బాగ్‌లో పోసి, బాగ్‌లతో సహా పాతి పెట్టేశారు. మళ్ళీ రాళ్లు అమర్చారు. అక్కడ ఏ ఆనవాలు మిగలనంత పకడ్బందీగా పని జరిగి పోయింది. మాధవి నిశ్చేష్టురాలిగా చూస్తోంది జరుగుతున్న తతంగమంతా.

నలుగురూ లేచి అన్నీ సర్దుకుని గడప దాటారు. ఒక గంట వరకూ అలాగే బొమ్మలా గోడకి జారపడి కూచుంది మాధవి. దీపం కొండెక్కింది. ఎప్పుడు ని(ద పట్టిందో ఆమెకి తెలియదు. మెలుకువ వచ్చేసరికి తెల్లవారుతోంది. గబ గబా బైట పడింది. నిన్న చూసిన (పదేశంలో బండి

## రచయి(తి స్వపరిచయం

అనివార్య కారణాల వల్ల ఫోటో పంపలేకపోతున్నాను.

నా మొట్టమొదటి కథ. 'ఓ తల్లి కథ' ఆం(ధజ్యోతిలోనే అచ్చయింది. (కిందటి సంవత్సరం మ్యాజెర్స్ తెలుగు కళా సమితి వారి ఉగాది మినీ కథల పోటీలో మొదటి సారిగా బహుమతి అందుకున్నాను. (పభవ ఉగాది మినీ కథల పోటీలో కూడా నాకు బహుమతి నిచ్చి ఎంతో (పోత్సాహాన్నిచ్చిన ఆం(ధజ్యోతి వారికి నా కృతజ్ఞతలు.

సుమారు పది కథలు, ఒక నవల ఇంతవరకూ అచ్చయ్యాయి.

మా వారు డాక్టర్ (పసాదరావు. సైంటిస్ట్. మా కిద్దరు పిల్లలు. అమ్మాయి, అబ్బాయి. మామూలు గృహిణిని. ఇంతకంటె నా గురించి చెప్పుకో వాల్సిందేమీ లేదు.

—జె.స్వర్ణలత, రాజమం(డి

లేదు. 'అంటే వాడు చావలేదన్న మాట! సూట్ కేస్ పోయింది. ఇంకా నయం_శీలం, (పాణం పోయి ఈ కాలువ ఒడ్డునే పడుండాల్సిన ఈ శరీరం..'నడక వేగం పెంచింది మాధవి. 'తనెదురుగా దొంగ తనం. ఆ వ్యవహారమంతా చూసింది. పోలీసు రిపోర్టు ఇస్తే. అమ్మో పోలీస్ స్టేషన్‌లో అడుగు పెట్టడం..అసలు మంచి పని కాదు. కాదని ఎలా ఊరుకోవడం? ఏదైనా చేయాలి. పోనీ జరిగినదంతా ఈ ఊరి పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కి (వాసి, అపరిచితు రాలు అని సంతకం పెడితే పోతుంది' అని నిర్ణ యించుకుంది మాధవి.

జరిగిన సంగతి అక్కకి చెప్పాలనుకుంది కాని వినే పరిస్థితిలో లేదు జయంతి. ఆమెకి గర్భ(స్రావ మైంది.

* * *

ఆరు నెలల తర్వాత మిసెస్‌గా మారిన మాధవి ఆ సాయం(తం ఏదో పుస్తకం చదువుకుంటుంటే భర్త రవీం(ద హడావుడిగా లోపలికొచ్చి మాధవిని అమాంతం గాల్లోకి లేపేసాడు.

"ఏమిటిది? వదలండి బాబూ" కళ్ళు మూసు కుంది మాధవి భయంతో.

"నాకు (పమోషన్ ప్లస్ అవార్డ్. ఇక నా ఫ్యూచర్ అఖండంగా వెలిగిపోతుందనుకో. ఇప్పుడే ఆర్డర్స్ వచ్చినట్టు తెలిసాయి. అంతా ఆ అపరిచితు రాలి దయ."

"ఓ ఆరు నెలల (కితం స్టేషన్‌కి ఉత్తరం వచ్చింది_కొన్ని పరిస్థితుల్లో తను రా(తివేళ భీమేశ్వ రాలయంలో వుండాల్సివచ్చిందని, ఫలానా చోట, ఫలానా విధంగా దొంగ సొమ్ము దాచిపెట్టబడిందని, తన కళ్లారా చూసానని (వాసింది. ముందు పట్టించు కోకూడదనుకున్నాను కాని ఏదో అనుమానం మళ్ళీ -ఏదైతే అదైందని రంగంలోకి దిగాను. ఇన్ఫర్మే షన్ కరెక్ట్. అంతేకాదు, చాలా రోజులు అక్కడ కాపు వేసి దొంగల్ని పట్టుకున్నాను. ఆమెవరో తెలిస్తే బావుండును. ఆ గజదొంగల్ని పట్టించిన వాళ్ళకి పది వేల రూపాయిలు (పకటించింది (పభుత్వం. ఆమె కాని కనబడితే చేతులెత్తి నమస్కరిస్తాను" మెరుస్తున్న కళ్ళతో చెప్తున్న భర్తని చూడ గానే మాధవి చెప్పలేని (థిల్ తో, ఉద్వేగంతో ఉక్కిరి బిక్కిరైపోయింది.

"ఆ అపరిచితురాలిని నేనే" అనబోయి చటు క్కున తమాయించుకుంది.

"తనేమిటి? లిమిట్స్ మర్చిపోతుంది. చెప్తే ఇంకేమైనా వుందా? బండివాడి కంటె, గజదొంగల కంటె భయంకరమైన విలన్‌గా మారొచ్చు. వచ్చే మిటి? ఖచ్చితంగా మారతాడు. ఈ దేశంలో ఆడదాని పరిధి చాలా చిన్నది. అందులో చిద్యంచ రస్ భిన్నతకి స్థానం లేదు. సాదాసీదాగా వుంటే చాలు. సంగతి తెలిస్తే ఈ మగాడు తననేం అందలం ఎక్కించెయ్యడు. 'అర్థరా(తి వేళ నువ్వు (పయాణం చేస్తావా? ఆ బండివాడు ఊరికే వదిలాడా? అమ్మో...అమ్మో...' అని గుండెలు బాదుకుంటాడు. అక్కడ్నించి అనుమానం పెను భూతమై తన జీవితంలో ఆనందాన్నంతా పీల్చే స్తుంది. తను అపరిచితురాలిగానే వుండి పోవాలి. యస్. అంతే."

తన భావ పరంపరని ఒక్క చిరునవ్వులో అథః పాతాళానికి తొక్కేసి "ఆ అపరిచితురాలికి థ్యాంక్స్. మీకు కం(గాచ్యులేషన్స్" అనగలిగింది మాధవి.

## గోటి బొమ్మలు



పయనం



బలీవర్ధము

—కాళీపట్నపు కృష్ణారావు, మురపాక